# గురువుకు పాఠం

**- డా. కేతు బుచ్చిరెడ్డి**

'అమ్మా! ట్యూషన్‌కు వెళ్ళొస్తాను' అని చెప్పి చెప్పల్లోకి కాళ్ళు పోనిచ్చి, గుమ్మం బయటకు వచ్చి, సైకిలెక్కింది అరుణ. ఆమె మాటలు కుట్టు మిషన్ కటకటల్లో కలిసిపోయి వినిపించలేదు శాంతమ్మకు'

గత కొన్నిరోజులుగా మునిసిపాలిటీ పారిశుధ్యపు పనివారల సమ్మె మూలంగా రోడ్లపైన, వీథుల్లోనూ, చెత్తాచెదారం పేరుకు పోయింది. ఘురుగుకాల్వలు దుర్గంధాన్ని వెదజల్లుతున్నయి. పందులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. రోడ్ల పక్కన చెట్లు ఎండిపోయి దీనంగా కనిపిస్తున్నాయి. చెత్తకుండీలు నిండిపోయి, చెత్తంతా చుట్టూ చేరి కుండీ కనిపించనంతగా పేరుకుపోయింది. ఇదంతా గమనిస్తూ కర్చీఫ్‌తో ముక్కుమూసుకుని ఒక చేత్తో సైకిల్ తొక్కుతోంది అరుణ. మంచు తెరలు, ననసన్నని చీకటి ముసుగుల్ని తొలగించుకుని ఈలోకం బయటకు రావడానికి–హాల్లో కూచున్న అపరిచిత వ్యక్తుల మధ్యకు రావడానికి బిడియపడుతున్న బాలుడిలా– తూరుపు దిక్కున బాలభానుడు భయం భయంగా మెలమెల్లిగా అడుగులో అడుగువేస్తూ వస్తున్నాడు.

సైకిల్ పక్కన స్టాండ్ వేసి నిలబెట్టివచ్చి కాలింగ్ బెల్‌నొక్కింది అరుణ. తలుపుతీసి, చూసి 'గుడ్ మార్నింగ్' అన్నాడు కృష్ణకుమార్.

'గుడ్‌మార్నింగ్ సార్' అంది అరుణ.

'ఇప్పుడే నాకు అరుణోదయమయింది' అంటూ చాపతెచ్చి కూచోమన్నాడు కృష్ణకుమార్.

చాపమీద కూర్చు, హార్పర్, రామారావు బయో కెమిస్ట్రి బుక్కులు, నోట్ బుక్కులు ముందు పరుచుకుంది అరుణ.

లోపలినుండి కాఫీ కప్పుతో వచ్చిన కృష్ణకుమార్, అరుణ పక్కనే కూచుంటూ, ఆమె మోకాలు మీదుగా చేత్తో తాకుతూ కాఫీకప్పు ఆమె ముందర పెట్టి 'తీసుకో' అన్నాడు.

'కాఫీ అలవాటు లేదు సార్' ఇబ్బందిగా ముఖం పెట్టి అంది అరుణ.

'ఫరవాలేదు. ఏదైనా చేసుకుంటే అలవాటవుతుంది. పైగా చలిగావుంది. ఒక కప్పు కాఫీ తీసుకుంటే కొత్త శక్తివస్తుంది. చెప్పే పాఠం ఒంటబడుతుంది. అరుణ కాఫీ తాగలేదు. కప్పు పక్కన పెట్టింది. కప్పులోని కాఫీ చల్లారిపోయింది.

బయో కెమిస్ట్రి ఆఫ్ ఫాట్స్ చాలా చక్కగా చెప్పాడు కృష్ణకుమార్. బాగా అర్థం చేసుకుని ఆనందించింది అరుణ.

'ఈఫా' అంటే ఏమిటీ?

'ఎసెన్షియల్ ఫాటీ యాసిడ్స్' చెప్పింది అరుణ.

'వాటి పేర్లు చెప్పండి'

వరసగా పది పేర్లు చెప్పింది.

'సెభాష్! అరుణా! బాగా చెప్పావు.' మెచ్చుకోలుగా ఆమె భుజం తడుతూ అన్నాడు కృష్ణకుమార్.

కోపం, అసహ్యం కలిసిన చూపు అరుణముఖం ఆవరించింది. గమనించిన కృష్ణకుమార్ సారీ, అరుణా! నువ్వు బాగా చెబుతూ వుంటే సంతోషం పట్టలేక. ఆ.. అంతే.. ఏ గురువుకైనా బాగా చెప్పే స్టూడెంట్‌ని చూస్తే ఆనందమే కదా' సర్దుబాటు చేస్తూ అన్నాడు.

'ఆ..' అంది ముక్తసరిగా అరుణ.

సైకిలెక్కి ఇల్లు చేరింది.

టిఫిన్ రెడీ చేసి, మళ్ళీ కుట్టుమిషన్ మీద కూచుంది శాంతమ్మ.

భర్తను కోల్పోయి, ఉన్న ఊర్లో వుండలేక, కూతురు చదువుకోసం, ఉన్న కాస్తపొలం, ఇల్లు అమ్మి, పట్నం వచ్చి చేరింది శాంతమ్మ. అరుణను బాగా చదివించి, ఉద్యోగస్తురాల్ని చేసి, ఒక మంచి సంబంధం చూసి పెళ్ళిచేయడం తన ధ్యేయంగా భావించి, రేయింబవళ్ళు కుట్టుమిషన్‌తో సంపాదించి, ఇల్లు గడుపుతోంది. అరుణ కూడా బాధ్యతగా చదువుకొని మంచి మార్కులతో డిగ్రీలో చేరింది.

తను పడుతున్న కష్టాల్ని కూతురు అరుణను చూసి, మరిచిపోగలుగుతోంది శాంతమ్మ.

తనకోసం శ్రమిస్తున్న అమ్మను చూస్తే అరుణకు కడుపుతరుక్కుపోతుంది.

'ట్యూషన్ బాగా చెబుతున్నారామ్మా, మీ సారూ!' అడిగింది శాంతమ్మ.

'ఆ!' అంటూ వంటగదిలోకి వెళ్ళింది అరుణ.

వెంట వెళ్ళి, పీటవేసి, ఉప్మా, ఊరగాయ పెట్టింది శాంతమ్మ.

'గ్రూపు మార్చుకున్నావు. సబ్జెక్టు కొత్తది. అప్పడే క్లాసులో కొన్ని పాఠాలు అయిపోయి వుంటాయి. అవన్నీ బాగా చెప్పించుకుని చదువుకో తల్లీ' అంది శాంతమ్మ అరుణ తల నిమురుతూ, పక్కన కూచుంటూ.

'అలాగే అమ్మా' అంది అరుణ టిఫిన్ పూర్తి చేస్తూ.

గబగబా స్నానం పూర్తి చేసి, డ్రెస్ చేసుకుని, అమ్మకు చెప్పి, సైకిలెక్కి కాలేజీకి బయలుదేరింది అరుణ.

కూతురుని చూస్తూ తన కలలకు ఒకరూపం ఏర్పడుతున్న తృప్తితో నిట్టూర్చింది శాంతమ్మ.

బయోకెమిస్ట్రి లెక్చరర్ కృష్ణకుమార్ బాగా చెబుతాడని పేరుంది కాలేజీలో. కానీ ట్యూషన్లు అమ్మాయిలకు మాత్రమే చెబుతాడు. అదీ ఒక్కరికి మాత్రమే. సిలబస్ పూర్తయిన తర్వాత మరొకరికి, ఇలా అంతే!

రోజూ ట్యూషన్‌కి వెళ్ళివస్తోంది అరుణ. రోజూ ఒక ఒక కొత్త సమస్యతో సతమతమవుతూ కూడా వెళుతోంది. కృష్ణకుమార్ తన భార్య గయ్యాళీ



## డబ్బుంటే చేదా?

మొదట్లో పెప్సీకోలాకి మోడల్‌గా పని చేసిన ఆమీర్ ఖాన్ ఇప్పుడు కొత్తగా కరిష్మా కపూర్‌తో కలిసి కోకకోలాకి ఒక యాడ్ ఫిలిం చేయబోతున్నాడు. 'రాజా హిందుస్తానీ' సినిమాకంటే ఈ యాడ్ ఫిలింకి ఎక్కువ పేరొస్తుందని స్టేట్‌మెంట్లు కూడా దంచుతున్నారు. ఎందుకంటే 'రాజా హిందుస్తానీ'లో కొండమీద వర్షంలో ముద్దు సీన్‌లో ఎలా జీవించాలో అంతకు రెట్టింపు కష్టపడ్డారట ఈ యాడ్ ఫిలింలో. దీనికి ప్రతిఫలంగా ఇద్దరికీ కోటి రూపాయిల వరకు ముట్టి వుండవచ్చని అంచనా (ఇదేదో బాగుంది కదూ).

అని, పిచ్చిదని, చదువు సంస్కారాలు లేని మొద్దు అని, తను నరకం అనుభవిస్తున్నానని పాఠంలో భాగంగా చెబుతుంటే జీర్ణించుకోలేక పోయింది అరుణ.

'నీ తెలివితేటలు, అందం, చలాకీతనం, మంచి తనం నన్ను ఆకట్టుకున్నాయి. అరుణా' అని కృష్ణకుమార్ అన్నప్పుడు ఆ పొగడ్తల మాటలు తేళ్ళుజెర్రులూ ఒంటిమీద పాకినట్లు బాధపడింది అరుణ.

'నిన్ను పొందడం–అదే భార్యగా పొందడం ఎంతో అదృష్టం వున్న వాళ్ళకి దక్కుతుంది' అని కృష్ణకుమార్ అన్నప్పుడు–

'అవన్నీ ఎందుకు. ముందు పాఠం చెప్పండి సార్! మీరు లెక్చరర్. నేను స్టూడెంట్‌ని' కోపంతో అరుణ అరుణారుణ నేత్రఅయ్యేది.

'ఆ.. ఆ.. అంతే?' అని సర్దుకునే వాడు.

ఓరోజు నోట్సులో బయోకెమికల్ ఫార్ములా వేస్తున్నప్పుడు అరుణ చెయ్యి కృష్ణకుమార్ పట్టుకుని 'ఇక్కడ ఓ.హెచ్ గ్రూపు వుండాలి.. పట్టులాంటి నీ చేయి పట్టుకునే అదృష్టం.. అదే నిన్ను చేపట్టే భాగ్యం' చెబుతుండగానే చెయ్యి అతని చేతినుండి విడిపించుకుంది అరుణ విసురుగా.

'మృదువైన నీ చర్మానికి బయో కెమిస్ట్రీతో భాష్యం చెప్పవచ్చు' అన్నాడు కృష్ణకుమార్ ఆమెవైపు ఓరగా చూస్తూ.

కోరచూపుతో తల విదిల్చి, పుస్తకాలు తీసుకుని, చెప్పులు తొడుక్కుని సైకిలెక్కింది అరుణ.

అవాక్కయ్యాడు కృష్ణకుమార్. తలుపు దగ్గరవరకూ వచ్చి, వెక్కిళ్ళతో ఏడుస్తూ, చున్నీతో కళ్ళు తుడుచుకుంటూ వెళుతున్న అరుణను చూశాడు. ఇదంతా ఎవరైనా గమనిస్తున్నారేమోనని వీధిలోకి ఆ తర్వాత భార్య చూస్తుందేమోనని ఇంటిలోకి తొంగిచూశాడు.

మూడురోజుల్లు ట్యూషన్‌కు వెళ్ళకపోయేటప్పటికీ కారణం అడిగింది అమ్మ. 'సెలవు పెట్టిసారు ఊరెళ్ళాడమ్మా' అని పొడిగా చెప్పి, తప్పించుకుంది అరుణ.

కాలేజీలో ఇంగ్లీష్ లెక్చరర్‌ఝాన్సీ, అంటే అమ్మాయిలందరికీ గౌరవం. అక్కలాగా, స్నేహితురాలిలా కూడా అందరూ అభిమానిస్తారు.

ఝాన్సీ గదిలోకి అడుగుపెట్టింది అరుణ. ఆమె ఒక్కతే వుంది. కూచోమని చెప్పిన తర్వాతకూచుంది. ముఖంలో ఆందోళన, భయం, పట్టుదల ముప్పిరిగొనగా, కుర్చీలో అటూ, ఇటు కదలడం, పిడికిలి బిగించి వదలడం, గమనించి 'ఏమిటీ అరుణా! చెప్పు' అడిగింది ఝాన్సీ.

'మేడమ్.. కృష్ణకుమార్.. దగ్గరికి ట్యూషన్‌కువెళుతున్నా. ఆయన ప్రవర్తన.. అనవసరంగా తాకడం, అసందర్భంగా తన భార్య పిచ్చిది.. గయ్యాళిది, చదువు సంధ్యలు లేనిదని చెప్పడం.. నన్ను పొగడడం.. నేను బాగా నచ్చానని చెప్పడం.. ఆయన పద్ధతి నచ్చక, విసుగెత్తి ట్యూషన్ మానేశాను' కళ్ళు తుడుచుకుంటూ చెప్పింది అరుణ.



'ఏడ్వొద్దు. చెప్పమ్మా' అనునయంగా అంది ఝాన్సీ.


'నా చదువుకోసం మా అమ్మ రేయింబవళ్ళూ కష్టపడుతోంది. నాన్న లేడు. ఉన్న కాస్తపొలం, ఇల్లు అమ్మి టవున్‌కొచ్చి, అమ్మే ఒంటరి పోరాటం చేస్తోంది. నా చదువే మా సర్వస్వం. మా బతుకు' వెక్కిళ్ళ మధ్య చెప్పింది అరుణ.

'అర్థమయిందమ్మా. చాలామంది మంచివారే వుంటారు. కానీ కొంతమంది ఇలాంటి లెక్చరర్స్ కూడా వుంటారు. బోధగురువులే అందరూ వుండరు. బాధ గురువులూ కొందరుంటారు. అన్ని రంగాల్లో, శాఖల్లో, బంధువుల్లో, స్నేహితుల్లో మంచివారు, చెడ్డవారు వుంటారు. మాయమాటలు చెప్పి అమాయకులైన అమ్మాయిలపై వలలు విసురుతుంటారు. ఏ బలహీన క్షణాన్నో పొగడ్తలకు పొంగి, వయసుకులొంగి బలి అవుతారు. వంకర బుద్ధుల అయ్యవార్లకు టింకరింగ్ అవసరముంటుంది. వెకిలి వేషాలేస్తున్న వాళ్ళను గూర్చి బయటకు చెప్పకోకుండా లోపలే సహిస్తూ, వాళ్ళ ఆటలు సాగడానికి దోహదం చేస్తుంటారు కొందరమ్మాయిలు. భయంచేతో, మనకెందుకులే అనో, పరువు పోతుందనో, తేలుకుట్టిన దొంగలా గమ్మున వుంటారు. నిజానికి ఆ లెక్చరరే తేలు, దొంగ రెండు కూడా. తప్పు చేయనప్పుడు మీరెందుకు భయపడాలి? అలా చెప్పకుండా వుండడం మంచి పద్ధతికాదు. నీవు ధైర్యంగా చెప్పినందుకు నిన్ను అభినందిస్తున్నా' అంటున్న ఝాన్సీ ముఖంలోకి ఆశగా, ఆసక్తిగా చూసింది అరుణ.

'ఏం చేస్తే బాగుంటుంది మేడమ్?'

'చెప్తా! ఈరోజు సాయంత్రం ఆరుగంటలకి–ఇంతకు ముందు కృష్ణకుమార్ దగ్గరకి ట్యూషన్‌కివెళ్ళి మానేసిన అమ్మాయిల్ని–వాళ్ళ తల్లుల్ని వెంటబెట్టుకుని ఆయనింటికి రండి. ఇరుగు పొరుగు అమ్మలక్కలని పిలుస్తాం' ముగించింది ఝాన్సీ.

అనుకున్నట్టుగానే ఆరుగంటలకు క్లాస్‌మేట్స్, సీనియర్ అమ్మాయిల్తో అరుణ వచ్చింది. ఇరుగు పొరుగు ఆడవాళ్ళతో విషయం చెప్పి పిలుచుకొని వచ్చి చేరింది ఝాన్సీ. అందరూ కృష్ణకుమార్ ఇంటిలోకి ప్రవేశించారు. వాళ్ళని చూసి, కృష్ణకుమార్ 'ఝాన్సీ మేడమ్. మీరారండి. కూర్చోండి. అరుణా




మీరంతా కూర్చోండి' అన్నాడు కుర్చీలు చూపిస్తూ. 'ఆడమేళం. గౌరీవ్రతాలు-మరో పేరంటం పిలవడానికి వచ్చుంటారు' అనుకుని 'కళ్యాణీ! ఇలా రా' అంటూ పిలిచాడు భార్యని.

'ఏమండీ!' అంటూ ముందుగదిలోకి వచ్చిన కళ్యాణీ, అందరాడవాళ్ళని చూసి, ఆశ్చర్యం, ఆనందంలోంచి తేరుకుని 'నమస్కారం. రండి. కూర్చోండి' అంటూ సర్దుకుని సోఫా, కుర్చీలు చూపించింది. 'కాఫీలు తెస్తాను. వుండండి' అంది.

వెంటనే 'వద్దు.. కళ్యాణీ' అంది ఝాన్సీ.

అంతలో అందరూ సర్దుకుని కూర్చున్నారు.

'ఏమండీ! కళ్యాణిగారూ! మీదో ఇంత మర్యాద చూపిస్తున్నారు. బాగా మాట్లాడుతున్నారు. మీకేదో పిచ్చి అని, మీ ఆయన చెబుతున్నారు' మొదలెట్టింది ఝాన్సీ.

కళ్యాణి నివ్వెరపోయింది.

కృష్ణకుమార్ కళ్ళు తిరిగాయి. ముఖం పాలిపోయింది. తూలిపడబోయి తమాయించుకుని కుర్చీలో కూలబడ్డాడు.

'బంగారం లాంటి భార్యను పట్టుకుని పిచ్చిదంటావేం నాయినా'

'నీకు పిచ్చిగానీ లేదు గదా'

'ఆయనది మదపిచ్చిలెండి'

'ట్యూషన్ కొచ్చే అమ్మాయిలా కిట్లా చెప్పి బుట్టలో వేసుకుందామనా'

'చదువుచెప్పే వాళ్ళకి ఇలాంటి చిన్నబుద్ధులుండగూడదు'

'గురువంటే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల రూపం. నీ పాడుగాను గురువులందరికీ తలవంపులు తెచ్చావు'.

'నీలాంటి వాళ్ళు ఒకరున్నా అందరికీ చెడ్డపేరే!'

అందరి మాటలు-తూటాల్లా, శూలాల్లా, బాణాల్లా, కత్తుల్లా-దూరి, దిగబడి, గుచ్చి, కోసి కృష్ణకుమార్ మనసుని చిత్రవధ చేశాయి.

'ఏమండీ! విశ్వాసం, నమ్మకంపై ఆధారపడి వుంటుంది. సంసారం, ముందుగదిలో పాటాలే చెబుతున్నారనుకున్నాను. నా నమ్మకాన్ని, నన్ను నట్టేట్లో ముంచారు. మీ స్టూడెంట్స్‌కి పాటాలే కాదు, వాళ్లని అన్నివిధాలా చక్కదిద్దాల్సిన బాధ్యత కూడా గురువుగామీదే. కానీ మీరే ఇలా వారిని పాడుచేసే విధంగా ప్రయత్నిస్తే-కంచె చేను మేసినట్టు-ఇదేం పనండి. ఎందుకీ మీకీ చెడబుద్ధి' కళ్యాణి అందరి ముందు కృష్ణకుమార్ చొక్కా పట్టుకుని ఊపేస్తూ బాధంతా ముఖంలోకేకాదు, ఒళ్ళంతా వ్యాపించగా ఊగిపోతూ అంది.

కృష్ణకుమార్ తలవంచుకున్నాడు.

కలుపు పెరిగినప్పుడు పీకెయ్యాలే గానీ, వదిలేసి పంటను పాడుచేసుకోము. కాళ్ళకు బురద అయిందని కాళ్ళు కోసేసుకోము. కాళ్ళని శుభ్రం చేసుకుంటాం. కృష్ణకుమార్ బాగా పాఠాలు చెబుతాడు. చాలా ఎఫిషియంట్. బాగుచేసి ఉపయోగించుకోవాలి. దూరం చేసుకోకూడదు. ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం 'ఈవ్‌టీజింగ్' 'ఔట్ రేజింగ్ ది ఉమెన్స్ మోడెస్టీ' నేరాలక్రింద శిక్ష తప్పదు మరి. ఉద్యోగానికి ఉద్వాసన సరేసరి. మీ బుద్ధిలోని భూతాన్ని, మనసులోని కోతిని తరిమేశాం. బాధ గురువుకు ఈ బోధ జీవితాంతం మరిచిపోలేని గుణపాఠం కావాలి. జబ్బుని బట్టి చికిత్స. వ్యక్తి, వృత్తి, వయస్సు, నేరాన్ని బట్టి శిక్ష. ముందు మీ భార్యకు క్షమాపణ చెప్పండి' శాసించింది ఝాన్సీ.

'కళ్యాణీ.. నన్ను.. క్షమించు' అంటూ కృష్ణకుమార్ కళ్ళు తుడుచుకున్నాడు.

'సారీ సార్!' అంది అరుణ.

'సారీ నువ్వు కాదమ్మ చెప్పాల్సింది. నేను' అన్నాడు కృష్ణకుమార్.

'మనిషి కొకమాట. పశువుకొక దెబ్బ' కృష్ణకుమార్ వైపు చూస్తూ అంది ఝాన్సీ.

కృష్ణకుమార్ తల ఎత్తుకోలేకపోయాడు. ఆమె అలా అన్నప్పుడు చూస్తున్న ఆడవాళ్ళందరి చూపులు తన శరీరాన్ని, కుళ్ళబొడిచినట్టనిపించింది.

పదేళ్ళ, పన్నెండేళ్ళ తమ బాబు, పాప పక్కగది కర్టెన్ వెనకాల నుండి ఈ సన్నివేశాన్ని చూసి టిక్కుటిక్కు మంటూ వుండడం గమనించాడు కృష్ణకుమార్. పెళ్ళాం పిల్లల ముందు తలకొట్టేసినట్టు ఫీల్ అయ్యాడు.

'అమ్మాయిలూ రేపట్నుండి యధావిధిగా ట్యూషన్‌కురండి. కానీ ఒకరొకరుగా కాదు. ఇద్దరు ముగ్గురుగా' ఏమంటారు కృష్ణకుమార్?

'అలాగే' అన్నాడు కృష్ణకుమార్ భార్యవైపు చూస్తూ.

'ఇప్పటికైనా బుద్ధిగా పాఠాలు చెప్పండి' అంది కళ్యాణి కర్తవ్యాన్ని నిర్దేశిస్తూ.

మూడురోజులుగా మనోవ్యధతో ముభావంగా వుండడానికి కారణం ఇప్పుడు తెలుసుకుని అభినందన పూర్వకంగా అరుణవైపు చూసింది శాంతమ్మ.

'వెళ్ళొస్తాం' అంటూ మాటలతో, చేతులతో, కళ్ళతో మూకుమ్మడిగా సెలవు తీసుకున్నారు వాళ్ళంతా కృష్ణకుమార్ దంపతుల దగ్గర.

'ఆడమళయాళం' అంది అతని బుద్ధి. వెంటనే కృష్ణకుమార్ మనసు మూతిమీద కొట్టి 'స్త్రీ శక్తి' అంది.

అంతా బయటికొచ్చారు. ఇరుగుపొరుగు వాళ్ళకి కృతజ్ఞతలు చెప్పి, నమస్కారం పెట్టింది ఝాన్సీ. అరుణా, మిగతా స్టూడెంట్స్‌కూడా అదేవిధంగా చేశారు.

'డియర్ స్టూడెంట్స్! మీ తండ్రుల్ని, సోదరుల్ని పిలువమనలేదు. ఎందుకో తెలుసా? మగవాళ్ళు ఆవేశపరులు. ఇలాంటి విషయాల్లో తొందరపడి చేయి చేసుకుంటారు. తప్పు సరిదిద్దబోయి, తప్పు చేయకూడదు కదా. కృష్ణకుమార్‌కి దేహశుద్ధికాదు, బుద్ధి శుద్ధి చేయాలి. ఇప్పుడు సమస్య పరిష్కారమయింది' అంది ఝాన్సీ.

స్టూడెంట్స్ ముఖంలో ఆనందం వెల్లివిరిసింది.

ఝాన్సీ మనసులో సంతృప్తి మెరిసింది.

'అమ్మా! ట్యూషన్‌కు వెళ్ళొస్తాను' అని చెప్పి చెప్పులోకి కాళ్ళు పోనిచ్చి, గుమ్మం బయటకి వచ్చి సైకిలెక్కింది అరుణ. ఆమె మాటలు కుట్టుమిషన్ టకటకల్లో కూడా వినిపించి 'పోయి రామ్మా' అంది శాంతమ్మ.

మునిసిపాలిటీ పారిశుధ్యపు పనివాళ్ళ సమ్మె ముగిసినందున రోడ్లు, వీధులు శుభ్రంగా ఊడ్చి, చెత్తాచెదారం బళ్ళమీద ఊరి బయటకు తీసుకెళుతున్నారు. చెత్తకుండీలు కూడా శుభ్రంగా, అందంగావున్నాయి! కాలువలు క్లీన్‌గా వున్నాయి. మురుగు కంపు అనేదే లేదు. పందులు తిరగడం లేదు. రోడ్ల పక్కన పచ్చనిచెట్లు అందంగా గాలికి తలలూపుతున్నాయి. కర్చీఫ్‌తో ముక్కు మూసుకోకుండా స్వచ్ఛమైన గాలి పీలుస్తూ సైకిలు తొక్కుతోంది అరుణ.

మంచు తెరల్ని నవనవ్వని చీకటి ముసుగుల్ని చీల్చుకుని వెలుగులు చిమ్ముతూ లోకంలోకి వచ్చాడు బాలభానుడు.